కుప్పం మార్పు కోరుతోంది


వృద్ధురాలితో మాట్లాడుతున్న దుర్గ

- టీడీపీ పట్టున్న గ్రామాల్లోనూ ఆదరణ
- చంద్రబాబు అంకుల్ మీరు కూడా భరత్‌ను ఆశీర్వదించండి
- 'సాక్షి' ఇంటర్వ్యూలో భరత్ సతీమణి దుర్గా పద్మిని

కుప్పం రూరల్/శాంతిపురం: చరిత్ర సృష్టించడం అందరికీ సాధ్యమయ్యేది కాదు. రాజకీయాల్లో అయితే ఇదంత ఆషామాషీ కాదు. కొందరు అవకాశాలు కలిసొస్తే చరిత్ర సృష్టిస్తారు. మరికొందరు ఎదురు దెబ్బలను తట్టుకుంటూ జనంలోకి వెళ్తూ చరిత్ర సృష్టికి కారకులవుతారు. ఈ రెండో కోవకు చెందిన వారే ఎమ్మెల్సీ భరత్ దంపతులు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబుపై ఎన్నికల్లో పోటీ చేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి చంద్రమౌళి మరణాంతరం రాజకీయ ప్రవేశం చేసిన ఆయన కుమారుడు భరత్ తక్కువ కాలంలోనే ప్రజలకు చేరువయ్యారు. ఒంటరిగా ఉంటున్న భరత్‌ను చూసి వెళ్తామని కుప్పానికి వచ్చిన ఆయన భార్య దుర్గా పద్మిని జీవితాన్ని విధి మరో మలుపు తిప్పింది. 17 నెలలుగా నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతున్న తీరు రేపటి కుప్పం భవితకు పునాదులు వేస్తోంది. రాజకీయాల్లోకి వస్తానని అస్సలు కలలో కూడా అనుకోలేదన్నా..ఇక్కడ భరత్ ప్రజల్లో ఒకడిగా కలిసిపోయి, వారి కోసం ఎంతగా శ్రమిస్తున్నాడో కళ్లారా చూశా..అందుకే భరత్ గెలవాలనే లక్ష్యంతో రేయింబవళ్లు ప్రచారం చేస్తున్నా అని దుర్గా పద్మిని చెప్పారు. 'సాక్షి'కి ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆమె మాటల్లోనే..

చాప్టర్-1

విద్య..సాధికారత

నేను హైదరాబాదులో పుట్టాను. మా నాన్న ఎంకె సింగ్ తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం ఐజీగా ఉండేవారు. పోలీస్ డిసిప్లిన్, విలువలతో పెంచారు. భారతీయ విద్యాభవన్‌లో చదివాను. యోగాసనాలు నేర్చుకున్నా. యోగా టీచర్‌గా కొంతకాలం పాఠాలు చెప్పాను. ఫ్యాషన్ డిజైనింగ్‌లో మాస్టర్ డిగ్రీ, గ్రామీణాభివృద్ధిపై పీజీ చేశాను. బాల్యమిత్రుడు, ఐఏఎస్ అధికారి దివంగత డాక్టర్ చంద్రమౌళి కుమారుడు కెఆర్‌జె భరత్‌ను వివాహం చేసుకున్నాను. భరత్ ప్రోత్సాహంతో ఫ్యాషన్ డిజైనర్‌గా సినీరంగంలోకి ప్రవేశించాను. గబ్బర్‌సింగ్, కృష్ణం వందే జగద్గురుం, హరిహర రాజమల్లు తదితర సినిమాలకు పనిచేశాను. నేను రూపొందించిన దుస్తులకు ప్రత్యేక ప్రతిభావంతులతో మోడలింగ్ చేయించాను. పలువురు నుంచి ప్రశంసలతోపాటు అవార్డు అందుకున్నా. స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి కుటుంబాల్లో వివిధ సమస్యలతో డిప్రెషన్‌కు గురైన మహిళల్లో ఆత్మ విశ్వాసం నింపేందుకు, మహిళా సాధికారతకు కృషి చేశా. ఆ తర్వాత విదేశాలకు వెళ్లాం.

చాప్టర్ 2

నమ్ముకున్న వారి కోసం..

పశ్చిమాఫ్రికాలోని మారిటానియా దేశం నుంచి మా ప్రస్థానం అమెరికాకు మారింది. ఒకరోజు హఠాత్తుగా మామయ్య నుంచి భరత్‌కు ఫోన్‌కాల్ వచ్చింది. అర్జెంట్‌గా ఇండియాకు రమ్మని చెప్పారు. ఏం చేయాలో అర్థం కాలేదు. ఇద్దరం ఉద్యోగాలు వదిలి 2019లో వచ్చేశాం. కుప్పం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా ఉంటూ ప్రజా సమస్యలపై ఇక్కడ తన గళం వినిపిస్తున్న మామయ్య మొండి ధైర్యంతో మరో వైపు క్యాన్సర్‌తోనూ పోరాడుతున్న స్థితి చూసి భరత్ కదిలిపోయాడు. "నన్ను నమ్మి ప్రజలెందరో ఓట్లేశారు..ఇప్పటికీ నా వెంటే ఉన్నారు..వారందరి కోసం నా తరఫున ఇక్కడే ఉంటావా?" అని చనిపోవడానికి కొన్ని రోజుల ముందు మామయ్య కోరారు. భరత్ ఇక మరేమీ ఆలోచించలేదు. ఇక్కడే ఉండిపోయారు.

చాప్టర్ 3

కుప్పంలో సరికొత్త ప్రస్థానం

మామయ్య ప్రజల కోసం తన మీద ఉంచిన బాధ్యత తను స్వీకరించిన భరత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. ప్రజలకు దగ్గరయ్యారు. ఎమ్మెల్సీ అయ్యాక మరింత బాధ్యత పెరిగింది. పార్టీ పెద్దలు, జగనన్న సహకారంతో కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. నేను హైదరాబాద్‌లో ఉంటూ అక్కడ కెరీర్ పరంగా ఉండేదాన్ని. అప్పుడప్పుడూ కుప్పంకు వచ్చివెళ్లేదాన్ని. రాన్రాను ముఖ్యమైన పండుగలు, మా ఇళ్లల్లో ఫంక్షన్లకు కూడా భరత్ రాకపోవడం నాకు కోపమొచ్చేది. చాలా మిస్సవుతున్నట్టు ఒక ఫీలింగ్. ఇదే విషయమై భరత్‌ను ప్రశ్నించా. 'నువ్వు ఇక్కడొచ్చి చూడు..నా పరిస్థితి ఏమిటో తెలుస్తుంది' అని ఫోన్‌లో ఆయన చెప్పారు. అంతే! నేరుగా వచ్చేశా. వచ్చి చూస్తే చాలా ఆశ్చర్యమేసింది. నేను తొలిరోజుల్లో ఇక్కడికి వచ్చినప్పటి పరిస్థితి వేరు..ఇప్పుడు పూర్తిగా భిన్నం. ఆయన కోసం వచ్చిపోయేవాళ్లు.. ఈయన గ్రామాలకు వెళ్లడం..ప్రజలను కలవడం.. ఇలా పొద్దున్నుంచీ రాత్రి వరకు భరత్ ఎంత బిజీగా ఉంటున్నారో కళ్లారా చూశా. భరత్‌కు తోడుగా ఉండాలని నిర్ణయించుకున్నా. అప్పటి వరకు ఉంటున్న ఇంటి నుంచి మరో ఇంటికి మారాం.


ఎన్నికల ప్రచారంలో భరత్ దంపతులు (ఫైల్)

చాప్టర్ 4

'గడప గడప'తో మలుపు

ఆ తర్వాత మంత్రి పెద్దిరెడ్డి అంకుల్‌కు, మిథునన్నకు కలిశాను. వారం రోజులు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పల్లెటూళ్లకు వెళ్లు.. ప్రజలను కలువు..వాళ్ల సాధకబాధలు విను..అప్పుడు చూద్దాం అని నాకో పరీక్ష పెట్టారు. దీనినో సవాల్‌గా స్వీకరించా. వారి చెప్పినట్లే పల్లెలకు వెళ్లా..ప్రజలను కలిశా. ఏం మాట్లాడాలో తెలీదు. ఎలా అప్రోచ్ అవ్వాలో తెలియదు. నా లాంగ్వేజ్, కల్చర్ పూర్తిగా డిఫరెంట్. హిందీ, తెలుగులో బెరుకుగా..బెరుకుగా..భయం..భయంగా మాట్లాడేదాన్ని. ఇదంతా కొత్త కావడంతో బాగా ఇబ్బంది పడ్డాను. చివరకు క్రమంగా ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడ్డాను. భరత్ భార్యగా ప్రజలు నన్ను గుర్తించడం మొదలు పెట్టారు. 'జగన్ అన్నతో జనం.. భరత్ అన్నతో మనం' అనే కాన్సెప్ట్‌తో గ్రామాలకు వెళ్లాను. రోజుకు సగటున 18 కిలోమీటర్లు వెళ్లేదాన్ని. 191 రోజుల్లో మొత్తం 93 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలోని 25 వార్డులు, 619 ఆవాస ప్రాంతాల్లో పర్యటించాను .79వేల గృహాలను సందర్శించాను. గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు రెండో విడత ఇదే కార్యక్రమం కొనసాగించాను. ఎన్నో అనుభవాలు..మరచిపోలేని ఘటనలు. పేదరికం చూశాను. వివిధ వర్గాల ప్రజల సాధకబాధలే కాకుండా పథకాలతో వారు పొందిన లబ్ధినీ, ఆయా కుటుంబాల్లో పథకాలు తెచ్చిన మార్పునూ తెలుసుకున్నా. అన్ని వర్గాల ప్రజలు కూడా నన్ను ఇప్పుడు ఎంతో ఆప్యాయంగా ఆదరిస్తున్నారు. "భరత్ మంచివాడు. మీ అందరి కోసం ఇక్కడే ఉంటున్నాం..ఒక్కసారి అవకాశం ఇవ్వండి..జగనన్న చేసిన మంచి, మేలును చూసి ఆశీర్వదించండి..మరెంతో చేస్తాడు" అని ప్రతి ఇంటా కోరాను; కోరుతున్నాను. ఇప్పుడు ఏ ఊరు వెళ్లినా భరత్, దుర్గ అంటే తెలియని వారు లేరు. గ్రామాలకు వెళ్లినప్పుడు భోజనం టైంలో మా ఇళ్లకు వచ్చినావు..తినేసి వెళ్లమ్మా! అని ప్రేమతో ఆదరించిన వారైతే కోకొల్లలు.

> **ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఎదురైతే..?**
>
> చంద్రబాబు అంకుల్‌కు నవ్వుతూ నమస్కరిస్తాను. జగనన్న మేనిఫెస్టోతోపాటు భరత్, రెడ్డెప్ప అంకుల్ ఉన్న కరపత్రం ఇస్తాను. ఆశీర్వదించమని కోరుతాను. మేము ఇక్కడే నివాసం ఉంటున్నామని, ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారని చెబుతాను.

చాప్టర్ 5

మార్పు మొదలైంది

తెలుగుదేశం అంటే కరుడు కట్టిన అభిమానులు ఉన్న ఊర్లకు సైతం ధైర్యం చేసి వెళ్లా. ఎందుకొచ్చినావ్ పోమ్మా! నువ్వెంత చెప్పినా, ఏమి చేసినా మేము మీకు ఓట్లేసే లేదు.. అని ముఖం చిట్లించుకుని కుండబద్దలు కొట్టినట్లు చెప్పేవాళ్లు. మమ్మల్ని చూసి తలుపు లేసుకునేవాళ్లు. తలుపు తట్టినా తీసేవాళ్లు కాదు. రెండోసారి వెళ్లినప్పుడు వారి ముఖంలో స్మైల్. ఈసారి కొన్ని తలుపులు తెరచుకున్నాయి. పలకరించాను. ఏం చెప్పాలనుకున్నానో అది చెప్పాను. మరో పర్యటనలో ఆ ఊర్లకు వెళ్లినప్పుడు పూర్తిగా ఛేంజ్. నువ్విలా ఎన్నిసార్లు మా ఊర్లకు వస్తావమ్మా! అని మహిళలు ఒకింత ప్రేమ కనబరిచారు. 'మా మొగోళ్లు వేయకపోయినా భరత్‌కు మేము ఓట్లు వేస్తాం' అని దీవించారు. కొన్ని గ్రామాల్లో కొందరైతే నా ఎడమ అరికాలికి దిష్టిచుక్క పెట్టి ఆశీర్వదించారు. ఒక ఊరికి మండుటెండలో వెళ్లాను. నా కాళ్లు బొబ్బలెక్కుతాయేమోనని దారిపొడవునా బిందెలతో నీళ్లు పోసి ఇళ్లకు ఆహ్వానించారు. ఇంతటి ప్రేమాభిమానులు నా కలలో కూడా ఊహించలేదు. నన్నూ ఒక కుటుంబ సభ్యురాలిగా ఆదరిస్తున్నారు. అలాగే భరత్, మరో వైపు అత్త పద్మజ, మరిది శరత్, మా కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. అందరిదీ ఒకటే అభ్యర్థన ఒక్క అవకాశం ఇవ్వండి అని. ఈసారి అందరి ఆశీస్సులతో భరత్ గెలుస్తాడనే నమ్మకం ఉంది.


వృద్ధురాలి సంతోషం

సైకిల్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ ఔట్


ఫ్యాన్ గుర్తు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ సతీమణి రెడ్డెమ్మ

వి.కోట: చంద్రబాబు బూటకపు హామీలను నమ్మి సైకిల్‌కు ఓటు వేస్తే ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అటకెక్కిస్తారని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప సతీమణి రెడ్డెమ్మ హెచ్చరించారు. బుధవారం మండలంలోని బోయచిన్నాగపల్లె పంచాయతీలో వారు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి పార్టీ కరపత్రాలను అందజేసి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రజలకు ఏదైనా అభివద్ధి పనులు చేసింటే అవి చెప్పుకుని ఓట్లు అడిగేవారని, అదేమీ లేక జగనన్న పై దురజల్లుతూ ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు.

ఎమ్మెల్యే సతీమణి, సర్పంచ్ ప్రచారం

పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడను మరోసారి గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి పావనీగౌడ బుధవారం మండలంలోని తోటకనుమ పంచాయతీలో ప్రచారం చేశారు. చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మి మోసపోరాదని కోరారు. తన భర్తను గెలిపిస్తే ఈ పర్యాయం మరింత అభివృద్ధి చేస్తారని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. అలాగే పంచాయతీలోని నారాయణనగర్ లో వి.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ పిఎన్ లక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీఎన్ నాగరాజు ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు ,నాయకులు కుమారరాజా, నరేంద్ర, శశికళ, ఆంజనేయులు, క్రిష్ణప్ప, సుధాకర్, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారంలో పావనీగౌడ

వెళ్లొద్దు దుర్గమ్మా!

- ఎన్నికల ప్రచారంలో ఓ వృద్ధురాలి ఆప్యాయత


వృద్ధురాలిని ఓదారుస్తున్న దుర్గ

కుప్పం రూరల్: తన భర్త భరత్ గెలిపించాలని ఎన్నికల ప్రచారానికి వెళ్లిన దుర్గా పద్మిని ఓ వృద్ధురాలు వెళ్లొద్దమ్మా! ఇక్కడే ఉండమ్మా..అంటూ ఓ వృద్ధురాలు కన్నీటిపర్యంతమైన సంఘటన బుధవారం మోటిచేన్లులో చోటుచేసుకుంది. వివరాలు..కొడుకు, కుమార్తె ఉన్నా బాగోగులు విస్మరించడంతో సుబ్బమ్మ అనే వృద్ధురాలు గ్రామంలో అనాథగా బతుకీడిస్తోంది. ఇది తెలుసుకున్న దుర్గ గత నెల డిసెంబర్ నుంచి ఆమె సంరక్షణ బాధ్యత తీసుకుంది. ఆమెకు కావలసినవన్నీ సమకూరుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ గ్రామానికి వెళ్లిన దుర్గను చూసి.. కన్నబిడ్డలే పట్టించుకోకున్నా ఎంతో బాగా చూసుకుంటున్నావు దుర్గమ్మా..ఇక్కడే ఉండిపో అని సుబ్బమ్మ కోరింది. ఆమెను అనునయించి, కొంతసేపు ఆమెతోనే గడిపి, దుర్గ అక్కడి నుంచి మళ్లీ ప్రచారానికి బయల్దేరారు.

జగనన్న ప్రభుత్వంలోనే ప్రజలకు మేలు

గంగవరం: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ఇక నాలుగు రోజులు మాత్రమే ఉంది.. ఉన్న నాలుగు రోజులు పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా శ్రమించాలి.. అలాగే జగనన్న ప్రభుత్వంలోనే ప్రజలందరికీ మేలు కలిగిందని మరోసారి ఓటర్లను అభ్యర్థించాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. బుధవారం మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు జీడిమాకులపల్లె వద్ద ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని, టీడీపీ హయాంతో పోల్చితే ఎన్నో రెట్ల అభివృద్ధి జగనన్న పాలనలోనే సాధ్యమైందన్నారు. ఎంపీగా రెడ్డెప్ప, తనను ఎమ్మెల్యేగా మరోసారి ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరిగే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, రాధాక్రిష్ణ, రెడ్డెప్ప, ఆనంద, మంజు, రెడ్డి, దిలీప్, సంతోష్‌రెడ్డి, శివారెడ్డి, మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, వెంకటేశులురెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంటావూరులో..


గంటావూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే

పలమనేరు: స్థానిక గంటావూరులో అక్కడి నాయకులతో కలసి బుధవారం రాత్రి ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇప్పటికే వృద్ధులకు ఇంటి వద్ద పింఛన్లు ఇవ్వకుండా చేసింది చంద్రబాబేనని, ఇప్పుడు జగనన్న విద్యా దీవెన, వైఎస్సార్ చేయూత, ఈబీసీ నేస్తం , రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలను సైతం ఇవ్వరాదంటూ ఆయన కొర్రీలు పెడుతున్నారని దుయ్యబట్టారు. అలాగే మండలంలోని టి.వడ్డూరులో సర్పంచ్ మునస్వామితో కలసి పార్టీ నాయకులు గణేష్ యాదవ్ ఇంటింటా ప్రచారం చేశారు.

నేడు రాయలపేటలో ఎమ్మెల్యే పర్యటన

పెద్దపంజాణి: మండలంలోని రాయలపేటలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రెడ్డెప్ప, మండల కన్వీనర్ బాగారెడ్డి తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

FORMAT C-1
Declaration about criminal cases

(As per the Hon'ble Supreme Court judgement dated WP (C) No.784/2015 Lokprahari Vs Union of India and WP (C) No.536/2011 Public Interest foundation Vs Union of India and CC(C) No.2192/2018 in WP(C) No.536/2011)

Name and Address of Candidate: Krishna Raghava Jayendra Bharath son of Late Krishna Chandramouli Aged 35 years, resident of D.No.14-342, 1st Floor, Palace Road, Kuppam – 517 425, Chittoor Dist.

Name of Political Party: Yuvajana Sramika Rythu Congress Party

Name of Election: Andhra Pradesh Legislative Assembly

Name of Constituency: 175-Kuppam Assembly Constituency

I, Krishna Raghava Jayendra Bharath a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(a)	FIR No. With name and address of Police Station concerned	CR. No. 89/2018, Orvakal police station,Kurnool District, Andhra Pradesh.	Not Applicable	Not Applicable
(b)	Case No. with Name of the Court	PRC. No.7/2021, Special Mobile Court (JMFC), Kurnool	Not Applicable	Not Applicable
(c)	Section(s) of concernedActs/ Codes involved(give no. of the Section, e.g.Section..of IPC,etc.).	304-II of IPC, Sec 3 & 5 of Explosive Substance Act.	Not Applicable	Not Applicable
(d)	Brief description of offence	Occurred on 19-05-2018 at 13hrs at Airport construction site Orvakal Village & Mandal. One Mahesh and Durgaiah conducted open blasting without permission, license at Airport site and without taking any safety precautions and some stones which were came from blasting and hit the deceased Pillikandla Venkataiah	Not Applicable	Not Applicable
(e)	Whether charges have been framed (mention YES or NO)	No	Not Applicable	Not Applicable
(f)	If answer against (e)above is YES, thengive the date on which charges were framed	Not Applicable	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal/ Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	Not Applicable	Not Applicable	Not Applicable

(6) Cases of conviction

(I) I declare that I have not been convicted for any criminal offence. (Tick this alternative, if the candidate has not been convicted and write NOT APPLICABLE against alternative (ii) below)

OR

(ii) I have been convicted for the offences mentioned below: NOT APPLICABLE (If the candidate has been convicted, then tick this alternative and score off alternative (I) above, and give details in the Table below)

(a)	Case No.	Not Applicable	Not Applicable	Not Applicable
(b)	Name of the Court	Not Applicable	Not Applicable	Not Applicable
(c)	Sections of Acts/ Codes involved (given o. of the Section, e.g. Section....... of IPC, etc.).	Not Applicable	Not Applicable	Not Applicable
(d)	Brief description of offence for which convicted	Not Applicable	Not Applicable	Not Applicable
(e)	Dates of orders of conviction	Not Applicable	Not Applicable	Not Applicable
(f)	Punishment imposed	Not Applicable	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal has been filed against conviction order (Mention YES or No)	Not Applicable	Not Applicable	Not Applicable
(h)	If answer to (g) above is YES, give details and present status of appeal	Not Applicable	Not Applicable	Not Applicable

(Sd/- Krishna Raghava Jayendra Bharath)
175-Kuppam Assembly Constituency

రచ్చబండ

ఇట్లుంటే ఇంకెట్లా నాయినా!



రేయ్ యాడికి రా పోయినావ్..వాళ్ల పెచారానికి వచ్చుండారని పోయినా నాయినా..వాళ్లొస్తే.. ఆడా నీకేం పనిరా..?..లేదు నాయినా..వాళ్ల (వైఎస్సార్‌సీపీ) పెచారానికి జనం ఎంతమందొస్తాండారని పోయింటి.. బాగా దండిగా వచ్చినారు.. మరి మనోళ్లు రాలేదా..? నిన్న దినం వచ్చి పోయినారుగానీ పది మంది కూడా రాలా..బగిసేటుగా ఉంది. ఇది ఆ పార్టీ వోళ్లు చూసి ఫుల్లుగా నవ్వుకుంటాండారు. నాకు వోళ్ల మీద కోపం గొంతుకాడికి ఉంది నాయినా..ఏమిరావాళ్లు గెలుస్తారా..? నువ్ పోయి చూడా నాయినా! వాళ్ల ఎనకాల జనం ఎట్టాపోతుండారో.. మనం పిలిస్తే..పదిమంది రానంటుంటే.! ఏమి చూస్కోని అట్లా పోతాండార్రా వాళ్ల ఎనకాల?.. ఈ ఐదేండ్లుగా ఇంటి కాడికే పోయి అది ఇదీ చేసినారు. ఇండ్లకాడే తిరుగుతా ఉండారు. వలంటీర్లు అన్ని పనులు చేసి పెట్టినారు. ఇప్పుడు వాళ్లని ఇండ్ల పక్కకు రాకుండా చేసింది మన పార్టీనేనని ముసలీ ముతకా అంతా తిడ్తాండారు..శాపనార్థాలు పెడ్తాండారు..పింఛన్ల కోసం బ్యాంకుల కాడికిబోయి ఎన్ని అగసాట్లు పణ్నారో మనమూ చూస్తిమి కదా..ఇట్లుంటే ఇంకెట్లా నాయినా? పోటాపోటీగా ఎన్నికల బరిలోని పార్టీలు చేస్తున్న ప్రచారాలు ఆసక్తికర చర్చలకు తావిస్తున్నాయి. కాణిపాకంలో ఓ దుకాణం వద్ద ఇద్దరు తండ్రీ కొడుకుల మధ్య సాగిన సంభాషణ ఇది.

– కాణిపాకం

వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అండగా ఉంటా

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



రమేష్‌నాయుడు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి



తెల్లగుండ్లపల్లెలో ర్యాలీగా వెళుతున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే సునీల్‌కుమార్

తవణంపల్లె: వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అండగా నిలుస్తానని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భరోసా కల్పించారు. మండలంలోని తెల్లగుండ్లపల్లెలో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ నాయకుడు రమేష్‌నాయుడు ఇంటిపై దాడి చేసిన విషయం విధితమే. దీంతో బుధవారం తెల్లగుండ్లపల్లెకు విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డికి పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. మంత్రి తెల్లగుండ్లపల్లెలో సత్యమ్మకు పూజలు చేసి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాలని సత్యమ్మను ప్రార్థించారు. అనంతరం ర్యాలీగా ఎస్సార్‌సీపీ నాయకుడు రమేష్‌నాయుడు ఇంటికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జరుగనున్న ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన పట్నం నిరంజన్‌రెడ్డిని, తెల్లగుండ్లపల్లె కృష్ణమూర్తియాదవ్‌ను పరామర్శించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు హరిరెడ్డి, ఎంపీపీ ప్రతాప్‌సుందరరాయల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, జెడ్పీటీసీ భారతి, కోదండ, నేతలు రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, శరత్‌రెడ్డి,మధుకుమార్ పాల్గొన్నారు.

బాబును నమ్మితే భవిష్యత్ చీకటి



దళితవాడలో మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప

- ఎంపీ రెడ్డెప్ప

బంగారుపాళెం: చంద్రబాబు మాటలను నమ్మితే భవిష్యత్తు చీకటిమయమవుతుందని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బంగారుపాళెం దళితవాడలో పార్టీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాబు అబద్ధపు హామీల అమలు నీటి మీద రాతలని, ప్రజలు ఆయనను విశ్వసించరన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమమన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా డాక్టర్ సునీల్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి, ఎంపీటీసీ ఉష, కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కామరాజు, ఏఎంపీ వైస్ చైర్మన్ సర్దార్ పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



నెక్కుందిలో శ్రీనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి ప్రచారం



పెద్దమల్లెలలో ప్రచారం చేస్తున్న నేతలు



దేవళంపేటలో నేతల ప్రచారం

పుంగనూరు: రాబోవు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకటమిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నెక్కుంది గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేత శ్రీనాథరెడ్డి, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. పట్టణంలో బలిజ సంఘ నాయకుడు నానబాల గణేష్, మణి, త్యాగరాజు, రామకృష్ణ, భారతి, రాయల జగదీష్, తుంగా మంజునాథ్ ఎస్ఎస్.పేటలో ప్రచారం చేశారు. నక్కబండలో ముస్లిం మైనారిటీ మహిళలు రషీదాబేగం, సైదా, నీలు, షబాన, ఫైరోజ్, శ్రావణి, సంపత్, రిజ్వాన్ ప్రచారం చేశారు. అలాగే తాజ్‌నగర్, ఉర్దూ స్కూల్‌వీధిలో రహత్‌జాన్, ముబినా, షాతాజ్, దిల్‌షాద్, ఫరీదా, యాస్మిన్, అయిషా, జరీన్‌తాజ్ బ్యాలెట్ నమూనాలను పంపిణీ చేసి, ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసే విధానాన్ని వివరించారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): దేవళంపేట పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మురళీధర్, జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, సర్పంచ్ ఉష, కోదండయ్య, నరసింహులు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: బొమ్మయ్యగారిపల్లె, పెద్దమల్లెలలో పార్టీ నేతలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు. నేతలు చెంచురెడ్డి, కోటా వెంకటరమణ, గుండ్లూరి రామచంద్రారెడ్డి, చంద్రమౌళి రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సైపుల్లాఖాన్, కుమార్, విజయభాస్కర్‌రెడ్డి, రత్నశేఖర్, ముజీబ్, మల్లికార్జునరెడ్డి, శేఖర్, వెంకటరమణారెడ్డి, నూలు రెడ్డెప్ప, భాస్కర్‌రెడ్డి, రమణయ్య, వెంకటరత్న, రవీంద్ర పాల్గొన్నారు.

గెలిస్తే మరింత అభివృద్ధి



ఈవీఎం నమూనా చూపుతున్న స్వర్ణలతమ్మ

సదుం: వైఎస్సార్‌సీపీ మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి పెద్దిరెడ్డి సతిమణి పి.స్వర్ణలతమ్మ తెలిపారు. కంభంవారిపల్లె, చింతపర్తివారిపల్లె, రెడ్డివారిపల్లె, బూరగమంద, మొరవపల్లె పంచాయతీలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ఆమె పాల్గొన్నారు. ఎందరు ఏకమై వచ్చినా విజయం వైఎస్సార్‌సీపీదేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే ప్రతిపక్ష నాయకులకు ఓటు వేస్తే అది వృథా అవుతుందని తెలిపారు. ప్రచారంలో ఎంపీపీ ఎల్లప్ప, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, సర్పంచ్‌లు రేణుకమ్మ, రెడ్డి దీప, హనుమంతరెడ్డి, వెంకటరమణ, జగన్నాథం, ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున, నేతలు కృష్ణారెడ్డి, శివారెడ్డి, హరినాథరెడ్డి, శ్రీనివాసులు, ఆనందరెడ్డి, వెంకటస్వామి, గణేష్ రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, మహేష్, రామచంద్రయ్య, రమణారెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎన్నికలకు సహకరించండి



మాట్లాడుతున్న ఆర్వో చిన్నయ్య

పూతలపట్టు: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అభ్యర్థులు, రాజకీయనాయకులు సహకరించాలని ఆర్వో చిన్నయ్య తెలిపారు. బుధవారం స్థానిక ఆర్వో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగానే అక్కడక్కడ ప్రచారాల్లో గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. కోడ్ విరుద్ధంగా ప్రవర్తిస్తున్న వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ఈనెల 13న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

నేడు ఆత్మీయ సమావేశం

పుంగనూరు: మండలంలోని ఈడిగపల్లెలో గురువారం ముస్లిం యువత సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్రీ డీలర్ల అధ్యక్షుడు విజయారెడ్డి తెలిపారు. ముస్లిం యూత్ ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



కరిణిపల్లిలో నేతల ప్రచారం

పూతలపట్టు: పి.కొత్తకోట పంచాయతీ పరిధిలోని కరిణిపల్లి వైఎస్సార్‌సీపీ నేతలు నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీల్‌కుమార్‌ను, ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నేతలు అమర్నాథరెడ్డి, రాజారత్నంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రాజేష్ రెడ్డి, త్యాగ, సుధా, మొగిలిరెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రశాంతం

పూతలపట్టు: నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిశాయని ఆర్వో చిన్నయ్య తెలిపారు. బుధవారం 108 మంది ఉద్యోగులు, 24 మంది హోం ఓటింగ్ వినియోగించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పిడుగుపాటుకు ఆవు మృతి



మృతి చెందిన ఆవు

ఐరాల: పిడుగుపడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కామినాయనపల్లెకు చెందిన పాడి రైతు సుధాకర్‌నాయుడు తన పాడి ఆవును వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు కట్టేశాడు. బుధవారం గాలులు, ఉరుములతో కూడిన వర్షం కురిసింది. ఆసమయంలో పిడుగుపడి పాడిఆవు మృతిచెందింది. విలువ రూ.75 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

పుణ్యక్షేత్రాల మిళితం పూతలపట్టు

- 2009లో నియోజకవర్గ ఆవిర్భావం
- మామిడి సాగుకు ప్రత్యేకత
- ఇప్పటివరకు ఎగరని టీడీపీ జెండా



ప్రస్తుతం నియోజకవర్గ ఓటర్లు 2,23,326

పురుషులు : 1,10,500

మహిళలు : 1,12,815

ఇతరులు 11



కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయం

కాణిపాకం: వరసిద్ధి వినాయకస్వామి, అర్ధగిరి ఆంజనేయస్వామి, మొగిలీశ్వరస్వామి కొలువైన ప్రాంతాలను కలుపుతూ పూతలపట్టు కేంద్రంగా ఈ నియోజకవర్గం ఏర్పాటైంది. అయితే నియోజకవర్గ కేంద్రం కంటే బంగారుపాళెం ప్రగతి పథాన ముందంజలో ఉంది. ఇక్కడున్న ఐదు మండలాల్లో ఒక్కో మండలానికి ఒక్కో విశిష్టత ఉంది. ఈ నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచీ టీడీపీకి పరాభవమే కానీ ఒక్కసారి గెలుపు రుచి చూడలేదు. మూడు సార్లు ఒకే అభ్యర్థిని టీడీపీ బరిలోకి దింపడం విశేషం. మామిడి సాగుతోపాటు గుజ్జు పరిశ్రమలు అత్యధికంగా ఉన్న నియోజకవర్గంగా ఖ్యాతి గడించింది. నుంజర్ల, గూటాలవంక సాగు నీటి ప్రాజెక్టులు ఇక్కడ ఉన్నాయి.

నియోజకవర్గ స్వరూపం

గతంలో వేర్వేరు నియోజకవర్గాల్లో ఉన్న మండలాలు పునర్విభజనలో పూతలపట్టు నియోజకవర్గంలో చేరాయి. పూతలపట్టు, యాదమరి, బంగారుపాళెం, తవణంపల్లె, ఐరాల మండలాలు ఉన్నాయి. గతంలో బంగారుపాళ్యం, యాదమరి మండలంలో సగం పలమనేరు నియోజకవర్గంలో మరో సగం యాదమరి మండలం, తవణంపల్లె మండలాలు చిత్తూరు నియోజకవర్గంలో ఐరాల మండలం చంద్రగిరి నియోజకవర్గంలో, పూతలపట్టు మండలం వేపంజేరి నియోజకవర్గంలో ఉండేవి. 2009లో నియోజక వర్గాలు పునర్విభజన తరువాత పూతలపట్టు కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసి అందులో పూతలపట్టు, యాదమరి, బంగారుపాళెం, తవణంపల్లె, ఐరాల మండలాలను చేర్చారు.

రాజకీయ పోరు

పూతలపట్టు నియోజకవర్గం ప్రజలు ఎప్పుడూ వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టారు. నియోజక వర్గం ఏర్పాటు అయిన తరువాత 2009లో మొదటిసారి ఎన్నికలు జరగగా అప్పట్లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ రవి టీడీపీ అభ్యర్థి లలిత కుమారిపై గెలుపొందారు. అనంతరం 2014లో వైఎస్సార్‌సీపీ తరఫున ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, టీడీపీ అభ్యర్థి లలితకుమారిపై గెలుపొందారు. 2019లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎంఎస్.బాబు టీడీపీ అభ్యర్థి లలితకుమారిపై గెలుపొందారు.

నియోజకవర్గ సమాచారం

సచివాలయాలు	99
రైతు భరోసా కేంద్రాలు	65
ఆర్బీకేల్లో వెటర్నరీ కేంద్రాలు	14
వెటర్నరీ ఆస్పత్రులు	09
విలేజ్ హెల్త్ క్లినిక్‌లు	36



పూతలపట్టులో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం




పూతలపట్టులో నాడు నేడులో రూపుదిద్దుకున్న ప్రాథమిక పాఠశాల

పూతలపట్టు నియోజకవర్గంలో జూన్ 2019 నుంచి జూన్ 2023 వరకు వివిధ పథకాలతో లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	26,408	31.02
వైఎస్సార్ పెన్షన్ కానుక	26,803	263.87
వైఎస్సార్ చేయూత	14,757	66.17
వైఎస్సార్ ఆసరా	29,235	98.51
వైఎస్సార్ రైతుభరోసా	16,712	75.64
ఇంటినిర్మాణానికి(నేరుగా చెల్లింపు)	6,327	73.93
వైఎస్సార్ సున్నా వడ్డీ(ఏఎ)	30,153	13.30
వైఎస్సార్ కాపునేస్తం	1,077	45.82
ఉచిత పంటల బీమా	4,111	1.92
జగనన్న విద్యాదీవెన	12,889	34.93
జగనన్న వసతి దీవెన	9,978	15.46
వైఎస్సార్ నేతన్న నేస్తం	25	0.16
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	2,110	6.08
వైఎస్సార్ బీమా	491	7.11
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	764	0.45
వైఎస్సార్ వాహన మిత్ర	2,105	7.32
సున్నావడ్డీ పంట రుణాలు	3,173	1.01
ఇతర పథకాలు		
జగనన్న చేదోడు	1,461	56.67
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	5,947	22.57
రేషన్‌కార్డుదారులకు కోవిడ్‌సాయం	51,478	5.14
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	3,595	2.23
వైఎస్సార్ లా నేస్తం	13	0.08
వైఎస్సార్ కళ్యాణమస్తు	9	0.69
అర్చకులు/ఇమాంలు/పాస్టర్లకు	191	0.095
నాన్ డీబీటీ పథకాల లబ్ధి		
జగనన్న తోడు	1,17,734	621.55
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	3,678	7.58
జగనన్న గోరుముద్ద	3,800	3.76
జగనన్న విద్యాకానుక	10,950	7.77
ఇళ్లస్థలాలు(భూసేకరణ,పరిహారం చెల్లింపు)	4,987	124.67

నియోజకవర్గ ప్రత్యేకతలు

పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాల మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయం ఉంది. ఈ దేవాలయానికి వెయ్యేళ్ల చరిత్ర ఉంది. అర్ధగిరి ఆంజనేయ స్వామి క్షేత్రం తవణంపల్లెలో.. మొగిలీశ్వర స్వామి ఆలయం బంగారుపాళెం మండలంలో.. నుంజర్ల, గూటాలవంక సాగు నీటి ప్రాజెక్టులు యాదమరి మండలంలో ఉండగా నియోజకవర్గ కేంద్రంగా పూతలపట్టు ప్రత్యేకతను చాటుకుంటోంది. మామిడి పంట సాగు ఇక్కడి ప్రత్యేకత. ఐదు మండలాల్లో 1000 హెక్టార్లకు పైగా మామిడి పంట ఉంది. అలాగే మామిడిగుజ్జుతో జ్యూస్‌లను తయారు చేసి విదేశాలకు పంపే ఫ్యాక్టరీలు ఇక్కడ ఉన్నాయి.



అర్ధగిరి ఆంజనేయస్వామి ఆలయం

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ



వైఎస్సార్‌సీపీ నేతను పరామర్శిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

రొంపిచెర్ల: రొంపిచెర్ల పంచాయతీ వారనాసివారిపల్లెలో అనారోగ్యంతో బాధ పడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు చంద్రశేఖర్‌ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులు విచారించారు.కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.అండగా ఉంటామని భరోసా కల్పించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



కమ్మపల్లెలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

పుంగనూరు: సోమల మండలం నెల్లిమంద కమ్మపల్లెలో 15 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురావు, చంద్రశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో కమ్మపల్లె గ్రామస్తులు సయ్యద్, వల్లి, రియాజ్, అఫ్సర్, ముబారక్, మస్తాన్, బావాజి, షేక్‌మస్తాన్, షంషీర్, పఠాన్ బావాజాన్, మునాఫ్, మల్లి, మాలిక్, రెడ్డిబాషా, మహమ్మద్ పార్టీ చేరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ విధానాలు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై తాము చేరినట్లు వారు చెప్పారు.